RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :200 సోమవారం 06 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భాజపా ఒంటరిగానే పోటీ

హైదరాబాద్:రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భాజపా ఒంటరిగానే పోటీ చేస్తుందని భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. జనగామ జిల్లాలోని పార్టీ కార్యాలయంలో జరుగుతున్న పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులకు ఆదివారం ఆయన హాజరయ్యారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 'శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు రాష్ట్రంలో అమలు చేయడంలో విఫలమైన సీఎం రేవంత్‌రెడ్డి.. కేరళ ఎన్నికల ప్రచారంలో మాత్రం గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు అబద్ధాలు చెబుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప మరేదీ అమలు కావడం లేదు. త్వరలో ఈ పథకాన్నీ రద్దు చేస్తారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా భాజపా పోరాటం చేస్తుంది. ప్రశిక్షణ అభియాన్



కార్యక్రమాన్ని 900 మండలాల్లో నిర్వహిస్తున్నాం' అని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్యాణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు రమేశ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరుట్ల దశమంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.



సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

తెలంగాణ గడ్డపై న్యాయ స్ఫూర్తి విరాజిల్లాలి సీఎం రేవంత్ రెడ్డి

## తెలంగాణలో.. దేశంలోనే అత్యుత్తమగా

# హైకోర్టు సముదాయం

-2లో



"సంస్థాగత స్మృతి అనేది ఒక విలాసం కాదు. అది న్యాయపరమైన తార్కికతలో స్థిరత్వానికి పునాది. చక్కగా భద్రపరచబడిన మరియు అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పును బలోపేతం చేస్తాయి. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వడం చూసి నేను సంతోషిస్తున్నాను," అని ఆయన అన్నారు."



## నాదర్‌గుల్‌లో రూ.7 వేల కోట్ల

# భూకుంభకోణం

ప్రభుత్వ భూములపై కాంగ్రెస్ పెద్దల కన్ను

దీని వెనుక మంత్రి పొంగులేటి కుటుంబ సభ్యుల కంపెనీలు

హరీశ్‌రావు ఆరోపణ

హైకోర్టు తీర్పు కాపీ చూపిస్తున్న హరీశ్‌రావు

-2లో

పదేళ్లపాటు కేసీఆర్ ప్రభుత్వం వాటిని కంటికి రెప్పలా కాపాడితే.. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భారీ కుంభకోణానికి తెరలేపారు. ఈ భూముల్లో 600 మంది పేద రైతులు.. ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇప్పుడు వాళ్లను భూముల్లోకి రానివ్వకుండా బౌన్సర్లను, రౌడీలను పెట్టి.. పోలీసుల చేత దాడులు చేయించి అక్రమ కేసులు బనాయిస్తున్నారు.

# బెంగాల్‌లో మహా జంగిల్‌రాజ్



2029 నుంచే..2029 నుంచే లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలవుతాయని ప్రధాని తెలిపారు. 'బెంగాల్ సోదరీమణులతోపాటు దేశంలోని మహిళలందరూ 2029 నుంచి లబ్ధి పొందబోతున్నారు. ఇందుకోసం ఈ నెలలోనే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహించి బిల్లును ఆమోదించబోతున్నాం. తల్లులు, సోదరీమణుల ఈ హక్కు 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది. ఇక ఏ మాత్రం ఆలస్యం జరగదు' అని ప్రధాని పేర్కొన్నారు.

కూచ్ బిహార్: మాల్దాలో సర్ పరిశీలనకు వచ్చిన న్యాయాధికారులను ఘెరావ్ చేయడం తృణమూల్ కాంగ్రెస్ మహా జంగిల్‌రాజ్ పాలనకు నిదర్శనమని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. ప్రస్తుత ఎన్నికలు.. తృణమూల్ భయోత్పాతానికి, భాజపా భరోసాకు మధ్య జరుగుతున్నవని స్పష్టం చేశారు. ఆదివారం కూచ్ బిహార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం జరుగుతున్న నిర్ణయాత్మక ఎన్నికలివని, మే 4వ తేదీన ఫలితాల తర్వాత తృణమూల్ గూండాల లెక్కలన్నింటినీ సరిచేస్తామని పేర్కొన్నారు. 'ఈ క్రూరమైన ప్రభుత్వం బెంగాల్ పవిత్ర నేలపై ప్రతి రోజూ ప్రజాస్వామ్యాన్ని రక్తసిక్తం చేస్తోంది. ఏ రాజ్యాంగ వ్యవస్థనూ లెక్కచేయడం లేదు. రెండు మూడు రోజుల కిందట న్యాయాధికారులను మాల్దాలో ఎలా నిర్బంధించిందో దేశం మొత్తం చూసింది. మాల్దాలో జరిగింది తృణమూల్ అహంకారానికి నిదర్శనమే కాదు.. మహా జంగిల్‌రాజ్‌కు ఆలవాలమైన తృణమూల్ క్రూర ప్రభుత్వానికి ఉదాహరణ. తృణమూల్ మెడకు న్యాయపరమైన ఉచ్చు బిగుసుకుంటున్నప్పుడల్లా అది రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తోంది. సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకోవాల్సిన దారుణ పరిస్థితి నెలకొంది' అని మోదీ వ్యాఖ్యానించారు. సర్‌కు తృణమూల్ వ్యతిరేకం'చొరబాటుదారులను రక్షించేందుకు సర్, సీఏఏలను తృణమూల్ వ్యతిరేకిస్తోంది. హిందూ శరణార్థులకు పౌరసత్వం ఇవ్వడాన్ని ఆ పార్టీ అడ్డుకుంటోంది. తృణమూల్ 10 ఏళ్ల పాలనలో సరిహద్దుల్లోని జనాభాలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇక్కడ చొరబాటుదారులకు నేరుగా ఆ పార్టీ రక్షణ కల్పిస్తోంది. ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోకూ తృణమూల్ బెంగాల్ పేరు పెట్టలేదు. దానిని ఇష్తిహార్‌గా పిలుస్తోంది. దీనిని బట్టి వారు బెంగాల్ గుర్తింపును ఎలా మార్చాలనుకుంటున్నారో చూడండి' అని మోదీ పేర్కొన్నారు.



ప్రాజెక్టుల్లో పూడికతీతపై రెండ్రోజుల్లో ప్రతిపాదనలు పంపాలి నీటిపారుదల సమీక్షలో మంత్రి ఉత్తమ్

సమీక్షలో సూచనలు చేస్తున్న మంత్రి ఉత్తమ్

## వర్షాకాలంలోపు కాళేశ్వరం బ్యారేజీల

# పరీక్షలు పూర్తి

హైదరాబాద్: వర్షాకాలంలోపు కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో పరీక్షలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, బ్యారేజీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇంజినీర్లను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన పలు సూచనలు చేశారు. బ్యారేజీల పునరుద్ధరణ పనుల కోసం అవసరమైన పరీక్షలు చేసేందుకు సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్‌కు అప్పగించిన బాధ్యతను పూర్తిచేసేలా చూడాలన్నారు. పరీక్షల ఫలితాలు రాగానే వర్షాకాలంలో అవసరమైన పునరావాస డిజైన్లను సిద్ధం చేయాలని తెలిపారు. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టుల్లో 30-40% పూడిక ఉన్నట్లు జాతీయ సర్వేలు సూచిస్తున్నాయన్నారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించడానికి పూడికతీత చేపట్టాలని, దీని కోసం రెండు రోజుల్లోపు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ ఎడమకాలువ కింద, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో చివరిదశలో ఉన్న యాసంగి పంటలకు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. కాలువలకు నీటిని నిలిపివేసే ముందు చెరువులను నింపాలన్నారు. జూరాల ప్రాజెక్టు ఆనకట్ట మరమ్మతులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, జూరాల కొత్త వంతెన ఎక్కడ నిర్మించాలనేది ఖరారు చేయడంతోపాటు చిన్న బ్యారేజీతో కూడిన వంతెన నిర్మించేలా పరిశీలించాలని తెలిపారు. చీఫ్ ఇంజినీర్లు అందరూ తాగు, సాగు నీటి వినియోగంపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. సమావేశంలో శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, సలహాదారులు ఆదిత్యనాథ్‌దాస్, పరీక్షిత్ మెహ్రా, ఈఎన్సీ రమేశ్‌బాబు, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సీఈలు పాల్గొన్నారు.

# పార్టీ మారే ప్రసక్తే లేదు..



శామీర్‌పేట: తాను పార్టీ మారే ప్రసక్తే లేదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. పార్టీలు మార్చడం.. దుస్తులు మార్చినంత సులభం కాదని గుర్తు చేసుకోవాలన్నారు. ఎలాంటి తప్పు చేయకున్నా తనను మెడ పట్టి బయటకు గెంటేసిన భారాసలోకి వెళ్తున్నానంటూ.. తన సొంత పార్టీకి చెందిన వారే పోస్టర్లు వేసి పిచ్చి ప్రచారాలు చేస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తీవ్ర అవమానాలకు గురి చేస్తూ రాత్రికి రాత్రే భారాస నుంచి వెళ్లగొట్టారని, అధికార బలంతో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. వైఎస్ సీఎంగా ఉన్నపుడు కోరిన మంత్రి పదవి ఇస్తామంటూ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించినా.. తాను వెళ్లలేదన్నారు. కేసీఆర్‌ను ఓడించేందుకు రాజగోపాల్‌రెడ్డి, తుమ్మల, జూపల్లి, వివేక్ లాంటి వాళ్లు కాంగ్రెస్‌లోకి రమ్మని కోరినా.. అంగీకరించలేదని చెప్పారు. పదవుల కోసం పాకులాడబోనని, ప్రజల్నే నమ్ముకున్నాను తప్ప సామాజిక మాధ్యమాలను కాదని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో.. హుజూరాబాద్ తన పరిధి కాదని అన్నందున అటు వెళ్లలేదన్నారు. హుజూరాబాద్‌లో తాను ఉన్నపుడు మున్సిపల్ ఛైర్మన్, జడ్పీటీసీ ఎప్పుడూ ఓడిపోలేదన్నారు. అబద్ధాల పునాదులపైనే సీఎం రేవంత్‌రెడ్డి గెలిచి పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు.

# మోదీ ప్రభుత్వం ఎవరి మాటా వినదు



దిల్లీ: గృహహింస, దాడులు, వేధింపులకు గురైన మహిళలకు సహాయం చేసేందుకు కేంద్రం ఏర్పాటుచేసిన ఏక పరిష్కార కేంద్రాల(ఓఎస్‌సీ) పనితీరు లోపభూయిష్ఠంగా ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం ఎవరి మాటా వినడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. భద్రత అనేది ఓ పథకం కాదని, అది ప్రభుత్వ ప్రాథమిక భాధ్యత అని రాహుల్ వ్యాఖ్యానించారు. "ఓ మహిళ హింస నుంచి తప్పించుకొని ఓఎస్‌సీలను ఆశ్రయించినపుడు సహాయం చేయడానికి బదులుగా కేంద్రాల తలుపులను ప్రభుత్వం ఎందుకు మూసేస్తోంది. సిబ్బంది కొరత సహా దేశవ్యాప్తంగా ఉన్న ఫిర్యాదులను ఎందుకు పట్టించుకోవడం లేదు. భద్రతే ముఖ్యమైతే ప్రతి ఐదుగురు మహిళల్లో ముగ్గురికి సహాయం ఎందుకు అందట్లేదు. మహిళా-శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు కేటాయించిన ప్రతి వంద రూపాయల్లో 60 పైసలు మాత్రమే ఓఎస్‌సీలకు ఎందుకు ఖర్చుచేస్తున్నారు" అని రాహుల్ తన అధికారిక వాట్సప్ ఛానల్‌లో ప్రశ్నించారు. గత నెల 27న పార్లమెంటు ప్రశ్నోత్తరాల సమయంలోనూ రాహుల్ దీన్ని లేవనెత్తారు. వీటికి కేంద్ర మహిళా-శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రీ ఠాకుర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఓఎస్‌సీలు మిషన్ శక్తిలో భాగమని, 2015 ఏప్రిల్ 1న ఇది ప్రారంభమైనప్పట్నుంచి 2025 డిసెంబరు 31 వరకు 13.37 లక్షలకు పైగా మహిళలకు దీని ద్వారా సహాయం అందిందని ఆమె పేర్కొన్నారు. ఓఎస్‌సీల అమలు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలో ఉందని సావిత్రి స్పష్టంచేశారు.

# ఆదాయం లేని సంస్థతో రూ.2,250 కోట్ల ఒప్పందమా?

బంజారాహిల్స్:ప్రభుత్వం చేతకానితనంతో సింగరేణి సంస్థ నాశనమవుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన 'సేవ్ సింగరేణి' రౌండ్‌టేబుల్ సమావేశంలో కవిత మాట్లాడుతూ సింగరేణిలో డిపెండెంట్ కార్మికుల నియామకాల జోలికొస్తే ఊరుకునేది లేదన్నారు. నైనీ బ్లాక్ అవినీతి బాగోతాన్ని బయటపెట్టడం వల్లే కార్మికులపై డిప్యూటీ సీఎం భట్టి ఆక్రోశం పెంచుకున్నారని ఆరోపించారు. సింగరేణిని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు తెరలేపిందన్నారు. రాజస్థాన్ ప్రభుత్వంతో సింగరేణి సంస్థ రూ.11వేల కోట్ల ఒప్పందం చేసుకుందని... ఒక మెగావాట్ విద్యుత్తుకయ్యే ఖర్చుకు మూడు రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టేలా ఇది జరిగిందన్నారు. లిథియం రిఫైనరీ అంటూ రూ.27 లక్షల ఆదాయం కూడా లేని ఆల్ట్ మిన్



అనే చిన్న సంస్థతో రూ.2,250 కోట్ల ఒప్పందం ఎలా చేసుకున్నారని ప్రశ్నించారు. 'కొత్త లేబర్‌కోడ్‌ను అమలుచేసేది లేదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడంతో పాటు అసెంబ్లీలో తీర్మానం చేయాలి. మెడికల్ బోర్డును ఏర్పాటుచేయాలి' అని కోరారు. సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, హెచ్ఎంఎస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐకాస, ధర్మసమాజ్ పార్టీ, సింగరేణి కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణలో.. దేశంలోనే అత్యుత్తమగా హైకోర్టు సముదాయం

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 5, మనసాక్షి :**




నూతన హైకోర్టు సముదాయం దేశంలోనే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్--II భవన నిర్మాణా పనులకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసారు.అనంతరం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి,జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ,జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డి లతో కలిసి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హై కోర్టు భవన నమూనా ఫోటో ప్రదర్శన ను తిలకించారు.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ...ఇక్కడ రానున్న తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలోనే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని అన్నారు. కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా సౌకర్యాలు అన్నీ ఒకే ప్రాంగణంలో సమగ్రంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ ఇక్కడ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుంది. మనం సిద్ధాంతం నుండి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుంది," అని ఆయన అన్నారు. ఈ ఆడిటోరియంలో జిల్లా న్యాయవ్యవస్థ కోసం న్యాయ సదస్సు శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. "నేర్చుకోవడం మానేసిన న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆపేస్తుంది. నేను దేశవ్యాప్తంగా దీనిని చూశాను మరియు ఈ సంప్రదాయాన్ని బలంగా, దృఢంగా సమర్థిస్తున్నాను," అని ఆయన అన్నారు. మూడు అంతస్తులలో రూపొందించిన సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. ఆ చిత్తశుద్ధి, గంభీరత ప్రణాళికలోని మరో అంశంలో కూడా కనిపిస్తున్నాయి. సుస్థిరమైన మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారు. తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం, అది ఉన్న భూమిని గౌరవించాలి," అని సీజేఐ అన్నారు. కొత్త భవనం కోసం 100 ఎకరాలు కేటాయించడమే కాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ. 2,500 కోట్లకు పైగా మంజూరు చేసినందుకు ఆయన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే 100 ఏళ్ల పాటు సేవలందించేలా రూపొందించబడిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేళ్లలో పూర్తవుతుంది. 2024లో శంకుస్థాపన జరిగిన జోన్--I పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, జోన్--II ఒక న్యాయస్థానం అంత ముఖ్యమైనదిగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై న్యాయ స్ఫూర్తి విరాజిల్లాలని, అన్ని వర్గాల ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే 'న్యాయ దేవాలయం'గా కొత్త హైకోర్టు నిలుస్తుందని అన్నారు. సామాన్య పౌరుడికి కోర్టు చివరి ఆశ్రయమని, అలాంటి పవిత్ర ప్రాంగణాన్ని నిర్మించే అవకాశం తమ ప్రభుత్వానికి దక్కడం చరిత్రాత్మకమని అభిప్రాయపడ్డారు. రాబోయే వంద ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య పరస్పర గౌరవమే లక్ష్యంగా ఈ భారీ నిర్మాణాన్ని చేపట్టినట్లు ప్రకటించారు. తెలంగాణలో ప్రజా ?ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తీసుకున్న కీలక నిర్ణయాల్లో భాగంగా 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే జోన్--Iపనులు శరవేగంగా సాగుతున్నాయని, నేడు శంకుస్థాపన చేసిన జోన్-II నివాస సముదాయాలను కూడా డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. దేశంలోనే అత్యంత ఆధునిక ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ సముదాయం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 49 కోర్టుల నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని వెల్లడించారు. న్యాయవ్యవస్థ ఇచ్చే తీర్పులకే కాకుండా వారి అమూల్యమైన అభిప్రాయాలకు కూడా తమ ప్రభుత్వం అత్యున్నత విలువ ఇస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ నగర కీర్తి కిరీటంలో మరో మణిహారంగా నిలిచే ఈ అద్భుత కట్టడం, భవిష్యత్ తరాలకు న్యాయ విజ్ఞాన కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా, ప్రజలందరికీ త్వరితగతిన న్యాయం అందించే స్ఫూర్తిని బలోపేతం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సెక్రెటరీ వికాస్ రాజ్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ జి కర్ణన్, జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి, ఆర్డీవో రాజేంద్రనగర్ వెంకట్ రెడ్డి తహసిల్దార్ రాములు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# నాదర్‌గుల్‌లో రూ.7 వేల కోట్ల భూకుంభకోణం



హైదరాబాద్: హైదరాబాద్ నాదర్‌గుల్‌లోని సర్వే నంబర్ 613 (కొత్త సర్వే నంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల భూమిలో దాదాపు రూ.7 వేల కోట్ల భారీ స్కాం జరుగుతోందని, ఈ భూములపై కాంగ్రెస్ పెద్దల కన్ను పడిందని అసెంబ్లీలో భారాస డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టి.హరీశ్‌రావు ఆరోపించారు. కబ్జా వెనుక ఉన్నది మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యుల కంపెనీలేనని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే.. కబ్జాదారులను అరెస్టు చేసి, భూములను పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణభవన్‌లో ఆదివారం బాధిత కుటుంబాలతో కలిసి హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "ఈ భూములను ప్రభుత్వానికి చెందినవిగా డిక్లేర్ చేయాలని ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రతిపక్షనేత చంద్రబాబు లేఖ రాయగా.. 2007లో నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వీటిని ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీఐఐసీకి అప్పగించారు. ఈ భూములు వారసత్వంగా తనవే అని ఒక వ్యక్తి గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. ఆయనకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చింది. కానీ రాష్ట్రంలో ఉన్న ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం.. ఒక వ్యక్తికి 373 ఎకరాలు ఉండే అవకాశం లేదు. ఆయన ల్యాండ్ సీలింగ్ యాక్టు డిక్లరేషన్ ఇవ్వకుండా.. ఈ భూములను మూడు కంపెనీలకు విక్రయించారు.

ఈ విక్రయాలు చెల్లవని, ఇది సెక్షన్ 22ఎ కింద నిషేధిత జాబితాలో ఉంటుందని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారు. దీనిపై ఆ కంపెనీలు హైకోర్టుకు వెళ్లగా.. ఆర్డీవో నిర్ణయమే సరైనదని, భూముల క్రయవిక్రయాలు చెల్లవని సింగిల్ బెంచ్.. తర్వాత డివిజన్ బెంచ్ (13-10-2022న) స్పష్టం చేశాయి. తర్వాత వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లినా స్టే రాలేదు కనుక.. హైకోర్టు తీర్పే అమలులో ఉంటుంది. సుప్రీంకోర్టు వద్ద ఈ కేసు ఏప్రిల్ 7న విచారణకు రానుంది. ప్రస్తుతం భూభారతి వెబ్‌సైట్‌లోనూ ఇది ప్రభుత్వ భూమి అని.. ప్రొహిబిటెడ్ ల్యాండ్ అని చూపిస్తోంది. ఇంత స్పష్టంగా కోర్టు తీర్పులు, చట్టాలు ఉన్నప్పటికీ.. ప్రభుత్వం కొన్ని కంపెనీలకు కొమ్ము కాస్తోంది. ప్రభుత్వ భూముల్లో అడ్డగోలుగా కంచె వేసినా.. హైడ్రా ఎందుకు అడ్డుకోవడం లేదు?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !



రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రమాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ది చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతందీ. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు

మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి సృాద్యం కాగలదు.

# సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

**ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం**



చెన్నై: 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఎడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు.

÷-రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోదయోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వామ్యయుతమైన ఆందోళనలను పక్కనపెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా? లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా? అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.

# ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత

**సంక్షోభంతో హోటల్ పరిశ్రమ కుదేలు**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు**

పల్నాడు: దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు గ్యాస్ సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని విమర్శించారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మా గ్యాస్-మా హక్కు' నినాదంతో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొదటిగా రాజమండ్రిలో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# మేడారం పూజారి కుమారుడికి పరామర్శ

**ఘటనకు మంత్రులదే బాధ్యతన్న మధుసూధనాచారి**

వరంగల్:మేడారం గద్దెల వద్ద గతనెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి , ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. హన్మకొండలో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్‌ను వారు పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ. 10వేలు చేతిలో పెట్టి వెళ్లి ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి, అతడి భవిష్యత్ కోసం కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాధితుడి తల్లిదండ్రులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీరివెంట ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఈసం రామ్మూర్తి, మాజీ మదరి రామయ్య, కేయూ బీఆర్ఎస్వీ నాయకులు కొనుకంటి ప్రశాంత్, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఊర్కొండ,ఏప్రిల్ 05,మన సాక్షి**



సామాజిక సమానత్వం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన కృషి వెలకట్టలేనిదీ అని ఊర్కొండపేట సర్పంచ్ అబ్దుల్ రషీద్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఊర్కొండపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, బాబుజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం, సామాజిక సమానత్వం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, వార్డు సభ్యులు,గ్రామ యువకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**వెల్దండ, ఏప్రిల్ 05,మన సాక్షి :**



భారత మాజీ ఉప ప్రధాని, అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉద్యమకారులు, పార్టీల నేతలు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధిలో , అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్ చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో సుదీర్ఘ కాలం పాటు వివిధ శాఖల మంత్రిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాదిగల ఐక్యవేదిక వ్యవస్థాపకులు కొయ్యల పుల్లయ్య,మాజీ ఎంపీటీసీ లింగం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గెల్వయ్య, దాసరి రాము, మాదిగల ఐక్యవేదిక మండల అధ్యక్షుడు దూళ్ళ సామేల్, రిటైర్డ్ టీచర్ దాసరి జగన్, గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఈదులపల్లి అనిల్, నాయకులు పోలే అశోక్, గుద్దేటి నారాయణ, ముదిగొండ రమేష్, మునగల్ శెట్టి మల్లేష్ ,హనుమంతు నాయక్, సిర్సనగండ్ల శేఖర్, మాసుల బాలరాజ్, మట్ట విష్ణు గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, జంగయ్య , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 05 మన సాక్షి :**



భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందు కు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. దేశ రాజకీయ రంగంలో అర్ధ శతాబ్దానికి అగ్రశ్రేణి నేతగా శాసన సభ్యత్వంతో మొదలుకొని దేశ ఉప ప్రధాని వరకు ఎన్నో పదవులను బాబు జగ్జీవన్ రామ్ పొందారని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో మొదటి న్యాయ శాఖ, కార్మిక శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన సంస్కరణలు అనిర్వచనీయం అన్నారు. ఆయన జయంతిని సమతా దినంగా నిర్వహించుకుంటామని చెప్పారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వసతి గృహాలలో ప్రతీ వారం విద్యార్థులకు సందేశాత్మక సినిమాలను చూపించాలని, మూవీ క్లబ్ ను అన్ని వసతి గృహాలలో అమలు చేయాలన్నారు. అనంతరం వసతి గృహాల విద్యార్థినిలతో బాబు జగ్జీ వన్ రామ్ జీవిత చరిత్ర గురించి ఉపన్యాసం చెప్పించారు. విద్యార్థిని లను అభి నందించి వారికి రాత పుస్తకా లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, డీపీ ఆర్ వో రషీద్, కౌన్సిలర్లు మహేష్, రాజేష్, భరత్, ఏ ఎస్ డబ్లు ఓ పరమేశ్, సింగిల్ విండో డైరెక్టర్ సంక్లాపురం మల్లేష్, దళిత సంఘాల నాయకులు మొచ్చ శరణప్ప, సూర్యకాం త్, పరిగి రమేష్ ఈశ్వరమ్మ,మహదేవ్, ఎస్సీ వసతి గృహా ల వార్డెన్లు, ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిఎంఆర్ ను సన్మానించిన బార్ సభ్యులు



**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 05, మన సాక్షి :**

న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు కు విశేషంగా కృషి చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డిని ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులంతా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతు ఈ చట్టం కోసం పునాది నారాయణ పేట బార్ అసోసియేషన్ ధర్నా స్థలి దగ్గర నే మొదలయ్యి చట్టం గా మారింది అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నారా యణపేట బార్ అసోసియే షన్ సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలియజేశారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**వెల్దండ,ఏప్రిల్ 05, మన సాక్షి:**



మండల పరిధిలోని రాచూర్ తండాకు చెందినపాత్లావత్ అనూష కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి రూ.27 వేల రూపాయల చెక్కును ఆది వారం సర్పంచ్ శారద హరికిష్ నాయక్ అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు వరంలా, ఆస్పత్రి ఖర్చులకు గాను ఎంతో ప్రయోజనకరంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శైలజ వార్డు సభ్యులు రవీందర్ నాయకులు పర్వ శ్రీరా ములు అనూష రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం క్యాంప్ కార్యాలయం పై దాడి చేయడం హేమమైన చర్య..!

**వెల్దండ ఏప్రిల్ 05,మన సాక్షి :**



మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే చంద్రశేఖర రావు క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దాడి చేయడం హేమమైన చర్య అని మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి పుట్ట రాంరెడ్డి మాట్లాడుతూ.. ఈ దాడి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం పై జరిగిన దాడిగా క్యాంపు కార్యాలయంలో అక్కడ ఎమ్మెల్యే కేసీఆర్ ఫోటో పెట్టకుండా సీఎం ఫోటో పెట్టడం ఏమిటని ఎమ్మెల్యే ఫోటో ఉండకూడదా అని ప్రశ్నించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఎంపీల అధికార నివాసంలో ఎంపీల ఫోటో లేకుండా ప్రధాని మోడీ ఫోటో పెట్టగలరా అని ప్రశ్నించారు. క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలంటే అధికారులే పెట్టొచ్చు కదా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని వెంటనే ఎటువంటి పనులు మానుకోవాలని అన్నారు కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్ రెడ్డి, జోగయ్య, లింగం ముదిరాజు, పోలె అశోక్, నిరంజన్,సత్యం,రవిలతో పాటు తదితరులున్నారు.

# కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ,ఏప్రిల్ 05,మన సాక్షి:**



పార్టీ కోసం నిరంతరం శ్రమించి అకస్మాత్తుగా అకాల మరణం చెందిన ఓ కుటుంబాన్ని కాంగ్రెస్ కార్యకర్తలంతా చేయూతనిచ్చి అండగా నిలిచారు. మండల పరిధిలోని చెరుకూరు గ్రామానికి చెందిన ఎలుగస్కాన్ పేట దేవయ్య అనే కాంగ్రెస్ కార్యకర్త ఇటీవల అకస్మాత్తుగా అనంతరం జరిగింది. గ్రామంలోని తోటి కార్యకర్తలంతా అండగా నిలిచి రూ. 61వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెర్క రాజశేఖర్ తో పాటు పలువురు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి

**ధర్మారం,ఏప్రిల్ 05,మన సాక్షి:**



ధర్మారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మారం సర్పంచ్ దాగేటి రాజేశ్వరి , కమిటీ చైర్మన్ కంపెల్లి రాజేశం, వైస్ చైర్మన్ సోగల వంశీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి నారా ప్రేమసాగర్,ప్రచార కార్యదర్శి జారిపోతుల శ్రీకాంత్, కోశాధికారి బొల్లి సూర్య చరణ్, వార్డు సభ్యులు బొమ్మగాని సతీష్,దేవి కిషోర్, అర్ధవెల్లి రజిత రాము,సదా మౌనిక వెంకటేష్ , ఉప్పరి శ్రావణి సతీష్ , సోగల తిరుపతి,దళిత సంఘం నాయకులు దేవి జనార్ధన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగయ్య, నూనె సత్యనారాయణ, సుంచు మల్లేశం,దేవి నళినికాంత్, జాడి రాజన్న, ఓరెం చిరంజీవి, వివిధ పార్టీ నాయకులు పాలకుర్తి రాజేశం గౌడ్, తుమ్మల రాంబాబు (మాజీ ఎంపీటీసీ సభ్యులు), దేవి రాజారాం, పాలకుర్తి వెంకటేష్ గౌడ్ , ఈదుల శ్రీనివాస్ (మార్కెట్ కమిటీ డైరెక్టర్ )నాడం శ్రీనివాస్ గౌడ్, బండవరం సుమన్, దేవి అజయ్,రాగుల మల్లేశం,కరెంగళ కర్ణ, కంపెల్లి మల్లేష్ , బొల్లి రాజశేఖర్, బాయిని రాజు దేవి బబ్లూ, బొల్లి బన్నీ, నాయకురాలు దేవి లావణ్య, పిట్టల స్వరూప, గడ్డం రాజేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జాగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శం



**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 05, మన సాక్షి :**

నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాబు జగ్జీవన్ రావ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులు,ఉపాద్యాయులు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా పాఠ శాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త అని అన్నారు. ఆయన సేవలు మరువలేనివి అని అన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ మంగళ లక్ష్మణ్ శశిరేఖశిరీష నిర్మల శ్రీదేవి నరసింహులు నరసింహ రఘురాంరెడ్డి మాణిక్య,వెంకటేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి

**గొదవరిఖని టౌన్, ఏప్రిల్ 05,మన సాక్షి:**



భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, స్వరాజ్యం వచ్చిన తర్వాత ఆధునిక భారత నిర్మాణంలోనూ ఆయన స్ఫూర్తిదాయకమైన సేవలు అందించారని అన్నారు. గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడి, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్ర వేశారని తెలిపారు. జగ్జీవన్ రామ్ జీవితాంతం బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. దేశ రక్షణ మంత్రిగా ఆయన వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు. మనమందరం కలిసి పనిచేసి సమాజం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని,మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని

పిలుపునిచ్చారు. ముఖ్యంగా యూనిఫాం సేవల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,బాబూ జగ్జీవన్ రామ్ సాయుధ దళాలకు ప్రత్యేక గౌరవం ఇచ్చి దేశ రక్షణలో అందరినీ భాగస్వాములను చేశారని పేర్కొన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, ఆర్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

**శివంపేట,ఏప్రిల్ 05,మన సాక్షి:**



శివంపేట మండలంలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామంలో 10 గ్రామానికి చెందిన చందా శాంతమ్మకు చెందిన ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సర్పంచ్ ఉమా శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి ఆంజనేయులు ఈ మాధవరెడ్డి నవీన్ కుమార్ గుప్తా. జైపాల్ రెడ్డి వెంకటేశం మధుసూదన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**గొదవరిఖని టౌన్, ఏప్రిల్ 05,మన సాక్షి:**



గోదావరిఖని పట్టణంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ ల నుండి గౌడ కులస్తులు డప్పు చప్పుళ్ళు, బ్యాండు భాజాలతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు గట్ల రమేష్,

ముస్తఫా, గౌడ సంఘం నాయకులు హనుమంతు గౌడ్, కోట రవి గౌడ్,బాలసాని స్వామి గౌడ్, మంద రమేష్ గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, రవి గౌడ్,గున్నాల శ్రీధర్ గౌడ్, ఆరెల్లి కుమార్ గౌడ్, జనార్దన్ గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

**గోదావరిఖని ఏప్రిల్ 05,మన సాక్షి:**



నగరంలో బాబు జగ్జీవన్ రావ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హాజరై జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో, ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. దేశ ఉప ప్రణాళిక రక్షణ శాఖ మంత్రిగా కార్మిక శాఖ మంత్రిగా అనేక సేవలందించారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీష్ అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అడిషనల్ కమీషనర్ వెంకటస్వామి, గట్ల రమేష్, ముస్తఫా, కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్, ఇరుగురాళ్ల కృష్ణయ్య, కవంపల్లి స్వామి, టి.శ్రీనివాస్ పులిమోహన్, కోటగిరి పాపయ్య, జెవి రాజు, పర్లపల్లి రవి, దాసరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం ఎమ్మెల్యే కసిరెడ్డికి ఘన సన్మానం

**వెల్దండ,ఏప్రిల్ 05,మన సాక్షి:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 02న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆమనగల్లు లో వెల్దండ మండలానికి చెందిన కుప్పగండ్ల సీలింగ్ పట్టా భూముల గురించి చెదురుపల్లి కారేజ్ ఖాతా భూముల సమస్య పరిష్కారం కొరకై మంత్రికి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీ అందరికీ న్యాయం చేస్తుందని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు మాట ఇచ్చినందుకు ఆదివారం ఎమ్మెల్యే హైదరాబాదులో వారి స్వగృహం వద్ద మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భాగ్యమ్మ ఫుల్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు చల్ల వెంకట్ రెడ్డి మరో మాజీ ఎంపీటీసీ తగుళ్ల రామచంద్రయ్య , బొల్లంపల్లి ఉప సర్పంచ్ చొప్పరి రామకృష్ణ, వెల్దండ మండలానికి చెందిన చెందిన వివిధ గిరిజన నాయకులు పాల్గొని ఎమ్మెల్యేను శాలువతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. నిరంతరం రైతుల పక్షపాతిగా, రైతుల గురించి ఆలోచించే రైతు నేస్తం ఎమ్మెల్యే అని అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

**గోదావరిఖని,ఏప్రిల్ 05,మన సాక్షి:**



పుట్ట నారాయణ 48వ వర్ధంతి సందర్భంగా పుట్ట నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన సోదరుడు పుట్ట రాజన్న బుధవారం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.అమరుడైన పుట్ట నారాయణ ముస్త్యాల గ్రామానికి చెందిన గని కార్మికుడు పుట్ట నారాయణ జ్ఞాపకార్ధంగా అయన సోదరుడు పుట్ట నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. భవిష్య భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంది నాగరాజు, న్యూఇండియా పార్టీ జెవి రాజు, సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ పిఆర్ఓ ఎంఏ పాషాకు అంతర్జాతీయ అవార్డు

**ఆమనగల్లు, ఏప్రిల్ 05, మన సాక్షి:**



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఏ పదవ వార్షిక కన్వెన్షన్ సమావేశం శంషాబాద్ లోని అతిథి కన్వెన్షన్ హాల్లో జిల్లా గవర్నర్ లయన్ గడ్డం మహేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ మగేష్ లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ లయన్ జి బాబురావు గెట్ ఏరియా లీడర్ ఆర్ సునీల్ కుమార్ ఫస్ట్ వైస్ గవర్నర్ సురేష్ జిజ్ఞాని సెకండ్ వైస్ గవర్నర్ డాక్టర్ కె శశికాంత్, కన్వెన్షన్ చైర్ పర్సన్ జూలూరి రఘు హాజరయ్యారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ మగేష్ చేతుల మీదుగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు పిఆర్ఓ ఎంఏ పాషా కు అంతర్జాతీయ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.గత 18 ఏళ్లుగా లయన్స్ క్లబ్ సేవలను ప్రజలలో తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేస్తున్నందుకు క్లబ్ పిఆర్ఓ పాషాకు ఈ అవార్డు దక్కింది.జిల్లా స్థాయిలోనే అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని పిఆర్ఓ పాషా తెలిపారు.ఈ అవార్డుకు సహకరించిన లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ జి మహేందర్ కుమార్ రెడ్డి,మాజీ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి,మాజీ మల్టిపుల్ చైర్మన్ సందడి నరేందర్ రెడ్డి, మాజీ గవర్నర్ పి డి జి జూలూరు రమేష్ బాబు, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ సంపత్ జనార్దన్ రెడ్డి, రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి దామోదర్ రెడ్డి, జోన్ చైర్మన్ జూలూరు లింగయ్య,లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ బిక్షపతి,క్లబ్ అధ్యక్షులు కే గోవర్ధన్ రెడ్డి,క్లబ్ జిల్లా చైర్మన్ లు క్లబ్ సభ్యులు పాషకు అభినందనలు తెలిపారు.

## పట్టుదలతో కృషి చేస్తే జాతీయ స్థాయిలో రాణించవచ్చు..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 05, మన సాక్షి :**




పట్టుదలతో కృషి చేస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని రిటైర్డ్ పిఈటి ఆంజనేయులు అన్నారు.ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీలను ఆంజనేయులు ప్రారంభించి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే శ్రద్ధతో పట్టుదలతో క్రీడల్లో రాణిస్తే ఉన్నత స్థాయి కి ఎదగవచ్చని అన్నారు.జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఈ నెల 11,12 తేదీల్లో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో 25 మంది అథ్లెట్స్ పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు 100,200,300,500, 800,1500 మీటర్ల పరుగు పందెం, హైజంప్, లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రిటైర్డ్ పి ఈ టి ఆంజనేయు లు ను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ లు హారికా దేవి,భరత్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**శివంపేట,ఏప్రిల్ 05,మన సాక్షి:**



నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి 58వ జన్మదిన వేడుకలను సందర్భంగా శివంపేట మండలంలోని చిన్న గొట్టిముక్కల గ్రామ సమీపంలో పుణ్యక్షేత్రంగా వెలసిన సిరి సహకారం చేసిన స్వామి దేవస్థానంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్. మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్. నాయకులు ములుగు నాగేశ్వరరావు మాజీ ఎంపిటిసి ఎల్ నరసింహారావు. నాయకులు లకావత్ రాజేందర్ నాయక్. తదితరులు సిరి సహకారంజనేయ స్వామి దేవస్థానంలో ఆమె జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు హోమాలు చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాపతినిధులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 05, మన సాక్షి:**



బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని గౌతంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో గల ఆయన విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆమె ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సినియర్ నాయకులు రాము యాదవ్, బైరు అనిల్, మర్రి శ్రీనివాస్, వెంకటేష్, వాసుదేవ్ రావు, చిట్టి బాబు, సూర్య ప్రకాష్, భాను, మల్లేష్, రాజా, గణేష్ నాయక్, ఏపీ ప్రసాద్, దత్తు, అశోక్, సుధాకర్, సెల్ఫీ శ్రీను, విఘ్నేష్,సతీష్,అశోక్, భూమయ్య, లక్ష్మి, రాధిక, వరలక్ష్మి, సరిత, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఈఓ బాధ్యతలు స్వీకరణ

**వేములవాడ,ఏప్రిల్ 05,మన సాక్షి:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఇన్‌చార్జ్ ఈఓ బాధ్యతలు స్వీకారం.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ఈఓ ఎల్. రమాదేవి 13 రోజుల సెలవుపై వెళ్లిన నేపథ్యంలో, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఈఓ అంజనా రెడ్డిని ఇన్‌చార్జ్ ఈఓగా నియమిస్తూ ఎండోమెంట్స్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇన్‌చార్జ్ ఈఓగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆదివారం సాయంత్రం ఆలయానికి చేరుకున్న అనంతరం, అంజనా రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు.తరువాత ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రావణ్ కుమార్ శేషవస్త్రం, స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఈఓ చాంబర్‌లో అంజనా రెడ్డి ఇన్‌చార్జ్ ఈఓగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**సికింద్రాబాద్,ఏప్రిల్ 05, మన సాక్షి:**



బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని శాంతినగర్ ఆర్ నగర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లిగారి మహేందర్ పేర్కొన్నారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం శాంతినగర్ చౌరస్తాలు మహేందర్ వేడుకలు నిర్వహించారు. ముందుగా శాంతినగర్ చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి తన వంతు కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా ప్రజల గుండెల్లో బాబు జగ్జీవన్ రావు చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. దేశ యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు అడుగుజాడల్లో నడవాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్ కుమార్, అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గణేష్, కోశాధికారి విష్ణు ప్రసాద్, ఉపాధ్యక్షులు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామ స్వామి వారి ఊరేగింపు

**రామసముద్రం,ఏప్రిల్ 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం కమ్మవారిపల్లె గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి వారి ఉరుగింపు శనివారం, ఆదివారం కన్నుల పండువగా జరిగింది.స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి ఊరేగింపు చేసారు .చుట్టూ ప్రక్కల గ్రామాల నుండీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.రాష్ట్ర టిడిపి తెలుగు యువత అద్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఈ వేడుకలలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మాజీ సర్పంచ్ చలపతి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు,వెంకటరమ నాయుడు, కే రెడ్డప్ప,నవీన్ కుమార్, తెలుగు యువత నాయకులు శ్రీనాథ్, అశోక్, రాజు,బీజేపీ శ్రీకాంత్,భాను ప్రకాష్ పాల్గొన్నారు...

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు ప్రశంసనీయం

**కంగ్టి ,ఏప్రిల్ 05,మన సాక్షి :**



స్వతంత్ర సమరయోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని సర్పంచ్ దత్తు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కంగ్టి మండల జమ్గి (బీ) గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అత్యధిక కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత బాబు జగ్జీవన్ రామ్కే దక్కుతుందన్నారు.భారత ఉప ప్రధాన మంత్రిగా, వ్యవసాయ, రక్షణ, రైల్వే మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించిన మహనీయుడన్నారు. అలాంటి మహనీయుని సేవలను స్మరించుకోవడం భవిష్యత్ తరాలకు గుర్తుకు తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగభూషణం, మాజీ ఎంపిటిసి వెంకట్రావు, మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు దత్తు రావు, అబ్బు సాబ్, ఎమ్మార్పీఎస్ నాయకులు జగన్ మాదిగ, లాల్ కుమార్ మాదిగ,గ్రామ పెద్దలు, ఎంఆర్పిఎఫ్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**శివంపేట,ఏప్రిల్ 05,మన సాక్షి:**



మండల కేంద్రమైన శివంపేటలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# మహానీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్..!

## - మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ,ఏప్రిల్ 05,మన సాక్షి:**



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఎదురుగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత దేశంలో అణగారిన వర్గాల ఆశా కిరణం బాబు జగ్జీవన్ రామ్ అని, చిన్న వయసులోనే స్వాతంత్ర సమరంలో పాల్గొని భారత దేశ స్వాతంత్రానికి కృషి చేశారని, దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని , కార్మిక , రక్షణ , వ్యవసాయ శాఖ మంత్రిగా ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశానికి గొప్ప సందేశమని, ఆయన ఆశయాలు ఆదర్శం గా తీడుకొని సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారి ఆశయాలకు ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు .22 ఏళ్లకే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని కృషి చేశారన్నారు.డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,రెవెన్యూ ఆధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు వున్న కైలాస్ నేత, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్వాక నరేందర్, పెరికా షణ్ముఖ కుమార్, పాలడుగు నాగరాజు, కవితా రాణి, గోలి ఏడుకొండలు, పెరిక స్వాతి, శ్రీనివాసరావు, కత్తుల షణ్ముఖ కుమార్, జగన్ కుమార్ ,బుర్ర సుధాకర్ , కత్తుల సంజీవయ్య, అవుట రవీందర్, చక్కిలం రామరాజు, పెరిక శెట్టి,దుప్పల లక్ష్మీనారాయణ, ఆదిరెడ్డి, ధనలక్ష్మి , సైదులు, కాటం శివ తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి,జిల్లా అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు మర్రిగూడ బైపాస్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అలాగే ఎన్ జి కళాశాల వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు.

# బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 05, మన సాక్షి:**



పట్టణంలోని భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, "భారత హరిత విప్లవ పితామహుడు" డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా, సుదీర్ఘ కాలం కేంద్ర మంత్రిగా బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు అద్వితీయం.సామాజిక సమానత్వం కోసం ఆయన పడిన తపన నేటి తరానికి స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్నబీమోజు నాగార్జున చారి,పెద్ది శ్రీనివాస్ గౌడ్,ఎండి.ఇలియాస్ ఖాన్, దైద సత్యం, దైద వెంకటేష్, గంగుల బిక్షం యాదవ్, మొండికత్తి లింగయ్య,వల్లంపట్ల వినోద్, సుదీర్ కుమార్,ఉబ్బపల్లి కృష్ణ, పందిరి వేణు,తిరందాస్ విష్ణు, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా , బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వోత్తమ్ రెడ్డి జన్మదినం... అన్నదానం

**సూర్యాపేట,ఏప్రిల్ 05,మన సాక్షి:**



ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, పబ్లిక్ క్లబ్ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ కింద ఫ్రూట్ కట్ చేసి సుమారు 500 మంది పేద ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ తో పాటు సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్యాది దంపతులు హాజరై స్వయంగా వడ్డించారు.ఈ కార్య క్రమంలో పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్ కక్కిరేణి శ్రీనివాస్ , కక్కిరేణి చంద్రశేఖర్, కలకోట లక్ష్మయ్య, బిక్కు మల్ల కృష్ణ, శ్రీరంగం రాము,వెంపటి శబరినాథ్, మిట్టపల్లి రమేష్ , తేరటపల్లి సతీష్, బజ్జురి శ్రీనివాస్ అయ్యప్ప విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘానికి దాతల విరాళం

**వెల్దండ,ఏప్రిల్ 05,మన సాక్షి :**



వెల్దండ మండలం పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఏర్పాటుకు దాతలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు విరాళాలు అందజేశారు. చల్లపల్లి గ్రామానికి చెందిన పకాడి. కృష్ణయ్య రూ. 3 వేల రూపాయలు, పకాడి అంతయ్య రూ.2 వేల రూపాయలు, పోలే చక్రవర్తి రూ. 2100, పోలే రవి రూ. 2 వేల రూపాయలు, పోలే శివకుమార్ రూ. 2 వేల రూపాయలు,కీ.శే. పకాడీ అంజయ్య జ్ఞాపకార్థంతో తల్లి జంగమ్మ రూ. 2 వేల రూపాయలు, కీ. శే. పోలే యాదయ్య జ్ఞాపకార్థంతో భార్య రాములమ్మ రూ. 2 వేల రూపాయలు ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పోలే అంజయ్య, సలహాదారులు కొమ్ము రవి, కమిటీ సభ్యులు పడాల వెంకటేష్, దార్ల యాదయ్య, పోలే అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం క్యాంపు కార్యాలయం పై దాడి సరికాదు

**ఆమనగల్లు, ఏప్రిల్ 05, మన సాక్షి:**

గజ్వేల్ లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనేది ప్రభుత్వ ఆస్తి అలాంటి కార్యాలయంపై దాడి చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులనే ధ్వంసంచేసినట్లేనని ఆయన పేర్కొన్నారు.ప్రజా స్వామ్యంలో ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరం అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని అసలు సమస్యల నుండి మళ్లించేందుకు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్ కోరారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి..!

**మిర్యాలగూడ, ఏప్రిల్ 05, మన సాక్షి:**



అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రావ్ అని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత దశరథ నాయక్, సామాజికవేత్త డాక్టర్ రాజు అన్నారు. జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే భవనంలో నిర్వహించిన జయంతి వేడుకలలో వారు పాల్గొని మాట్లాడారు. దేశ ఉప ప్రధానిగా, దళిత వర్గాల నేతగా వారి అభివృద్ధి కోసం పాటు పాటుపడిన మహానీయుడు జగ్జీవన్ రావ్ అని చెప్పారు. సామాజిక న్యాయం కోసం పాటుపడిన మహానేత అని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి జేఏసీ కోకన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగోండి మురళి యాదవ్, పిల్లలమర్రి రవికుమార్, తిరుపతయ్య, జవ్వాజి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంప్ కార్యాలయం పై దాడి చేయడం సిగ్గుచేటు..!

## - మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 05, మన సాక్షి:**



గజ్వేల్‌లోని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన అధికార కాంగ్రెస్ పార్టీ తీరుపై నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ అరాచక పాలనకు పరాకాష్ట అని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న ఇలాంటి కక్షసాధింపు చర్యల వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం పూర్తిగా పోయిందని భాస్కర్ రావు మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో విమర్శలను స్వీకరించాలే తప్ప, దాడులకు దిగడం పిరికిపంద చర్య అని..గజ్వేల్ ఘటనకు బాధ్యులైన వారి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

**మాడ్గులపల్లి, ఏప్రిల్ 05, మన సాక్షి:**



నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామంలో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా సంఘ కాపరి డా.నకిరేకంటి హరిబాబు మాట్లాడుతూ క్రీస్తు మరణించిన తిరిగి లేచిన రోజును ఈస్టర్ పండుగగా జరుపుకుంటారు అని అన్నారు.క్రీస్తు తన ప్రాణం సిలువలో అర్పించడం ద్వారా ఈ లోకానికి మనుషులకు పాప క్షమాపణ దిరికింది అని తన సందేశం అందించాడు ప్రపంచంలో సమస్త ప్రజలు క్రిస్టియన్స్ ఈ పండుగ గొప్పగా క్రీస్తు తిరిగి లేచిన దినంగా జరుపుకుంటున్నారు.ఈ కార్యక్రమం సంఘస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

## ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం

చెన్నై: 2026–27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఎడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు.

÷–రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోదయోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు.

# జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో దళితుల సమస్యలు పరిష్కరించండి..!

**మిర్యాలగూడ, ఏప్రిల్ 05, మన సాక్షి:**



అట్టడుగు వర్గాల పక్షాన కృషిచేసిన జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో నేడు రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడలోని ఈదలగూడ సెంటర్లో జగ్జీవన్ రావు విగ్రహానికి ఆయన పూలమాలలు వేశారు. అనంతరం మహనీయుల జయంతి నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తం ప్రకటించిన ప్రభుత్వం దాన్ని ఎందుకు అటకెక్కించిందో చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ పుట్టపాక శీను,మాజీ కౌన్సిలర్ రైతు సంఘం నాయకులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, 16వ వార్డు కౌన్సిలర్ జనాపాల సునీత కిరణ్ దళిత సంఘాల నాయకులు దున్న అచ్చాలు బొల్లంపల్లి పాపారావు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 05, మన సాక్షి:**



పట్టణంలోని అణగారిన వర్గాల ఆశాదీపం,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం వారి విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఈ పవిత్రమైన రోజున ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలగాని వెంకటేష్,పలు కుల సంఘాల నాయకులు రాజు, మొండికత్తి లింగయ్య, పరశురాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలలో ఏబిఏపి ముందంజ

**సూర్యాపేట,ఏప్రిల్ 05, మన సాక్షి:**




ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమంలు నిర్వహించడంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ముందంజలో ఉంటుందని ఏ బి ఏ పి రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు గురునాదన్, జనగామ తిరుపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపతి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సూర్యాపేట పట్టణం లో నిర్వహించిన ఏ బి ఏ పి జిల్లా జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు అధ్యక్షతనా కమిటీ సమావేశం సాధారణ ఎన్నికలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ బి ఏ పి సంస్థ ద్వారా దేశం లోని ఐదు రాష్ట్రలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భక్తుల సహా సహకారంతో శబరి మల వచ్చే భక్తులకు వస్తులు కల్పించే విదంగా ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు తో ఎప్పటికప్పుడు చర్చించడం జరుగుతుందనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో , మాజీ జాతీయ కార్యదర్శి వంకాయలపాటి శంకర్, జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు, కార్యదర్శి కే యాదగిరి, కోశాధికారి నరేష్ పి ఆర్ ఓ సుంకాని శ్రీనివాస్, కామాండెంట్ పులుసు ఎల్లేష్ సభ్యులు తస్నీర్ వాసుదావ్, మాలి లింగారెడ్డి ఎస్ శ్రీనివాస్, అశోక్, భీముడు అక్కల నరేష్ యాకుబ్ రెడ్డి, జెరిపోతుల లక్ష్మణ్, మాశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు అయ్యప్ప గురు స్వాములను శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఇటీవల స్వర్గస్తులయున పలువురు అయ్యప్ప భక్తులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

**ఏబిఏపి జిల్లా కమిటీ ఎన్నిక:**

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యపేట జిల్లా కమిటీని సభ్యుల ఆమోదం మేరకు ఏకగ్రీవం ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా జెరిపోతుల లక్ష్మణ్, కార్యదర్శి గా మాశెట్టి నరేష్, కోశాధికారి గా డి జగదీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా రాచకొండ శ్రీనివాస్, కొత్తగట్టు యాదగిరి, సహాయ కార్యదర్శి గా అక్కల నరేష్, ఈశ్వర్, పి ఆర్ ఓ గా చౌదరి రెడ్డి, కామండెంట్ గా పులుసు ఎల్లేష్, కార్యవర్గ సభ్యులు గా ముంతా శ్రీనివాస్, సందీప్,డి బీముడ్, యాకుబ్ రెడ్డి, జనార్దన్, లక్ష్మయ్య, శంకర్, బుచ్చయ్య,మట్టపల్లి నరేష్, లను ఎన్నుకున్నారు. నూతనం గా ఎన్నికైన సభ్యుల చే ప్రమాణ స్వీకారం చేయుంచారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను సన్మానించారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**వేములపల్లి,ఏప్రిల్ 05,మన సాక్షి:**




వేములపల్లి మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన ఆయన అంటరానితనం, కులవివక్షత ఎదుర్కొని వాటిని రూపుమాపడానికి విద్యా, రాజకీయమే మార్గమని వాటి ద్వారా పోరాడారని అన్నారు. 1935లో " డీప్రెస్ట్ క్లాసెల్ లీగ్ " అనే సంస్థను ఏర్పాటు చేసి దళితుల హక్కులకై ఒక సంస్థని స్థాపించారని అన్నారు. దళితుల హక్కుల కోసమై పోరాడి దేశ ప్రజలలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, వార్డు మెంబర్లు మల్లి కంటి నవీన, మాతంగి సుధీర్, ఎస్ కే హాజీ, మాజీ ఉపసర్పంచ్ అమిరెడ్డి శేఖర్ రెడ్డి, దైద రాజు, చెరుకుపల్లి సైదులు, బొంగర్ల వినోద్, మలికంటి రమేష్, మాతంగి విజయ్ కుమార్,గిరి, మల్లికంటి నాగేష్, పుట్టల జానయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి



**గరిడేపల్లి,ఏప్రిల్ 05,మన సాక్షి:**

గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామ సర్పంచ్ గుండు రామానుజ గౌడ్ అధ్యక్షతన ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ సి ఐ చరమశీద రాజు గౌడ్, ఎస్ ఐ చల్లికంట్టి నరేష్ పాల్గొనీ బాబూజీ చిత్రపటానికి పూలమాలవేసి, కొబ్బరికాయ కొట్టి, నీవాళ్లు అర్పించి, బొంతగాని శ్రీని వాస్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బాబూజీ,ప్రసిద్ధి చెందిన, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు మరియు ప్రముఖ రాజకీయ నాయకుడు. ఆయన భారతదేశపు మొదటి కార్మిక మంత్రిగా, రక్షణ మంత్రిగా (1971 యుద్ధ సమయంలో), మరియు ఉప ప్రధానిగా (1979) సేవలందించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ కడప దేవదానం మాజీ ఎంపీటీసీ బాల్దూర్ సందీప్ వార్డ్ నెంబర్ రామారావు కరుణాకర్,అమరావతి బాబు రాజు,పెదమర్తి విజయ్ పిట్ట మైసమ్మ కడప పెంటయ్య ఆదురు సుధాకర్ పిట్ట లక్ష్మణ గుండు వెంకన్న గుండు అశోక్ గుండు నరేష్,గుండు ప్రవీణ్ గుండు నాగేంద్రబాబు, గుండు రవి గుండు, వీరాజీ గుండు మహేష్, కోలా అంజమ్మ తదితరులు పాల్గొన్నారు .

# బాబుజగ్జీవన్ రామ్ సేవలు చరిత్రలో నిలిచిపోతాయి

**- జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు**

**సూర్యాపేట, ఏప్రిల్ 05,మన సాక్షి:**



డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. ఆదివారం డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండు వద్ద ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బస్టాండ్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి సభా వేదికపై ఏర్పాటుచేసిన ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని బాబు జగ్జీవన్ రామ్ విద్య అభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, వివక్షత నుండి పోరాట ప్రతిమ మొదలు పెట్టారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మొదటిసారి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని జగ్జీవన్ రామ్ చాలా గొప్ప వ్యక్తి అని అన్నారు.

అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహనీయులని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని 50 సంవత్సరాలు ప్రజాజీవితంలో ఉండి స్వప్రయోజనాల కోసం పదవులు అనుభవించలేదని, దేశానికి సేవ చేసిన గొప్ప మహనీయుడని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గం నుండి పదవులు మొదలుకొని తన జీవిత చర్మాంకం వరకు కూడ దేశానికి సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వినారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, తాసిల్దార్ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, నెమ్మది బిక్షం,నెమ్మది వెంకటేశ్వర్లు, చల్లమాల నరసింహారావు, డాక్టర్ రామ్మూర్తి, టిఎన్జీవోస్ జిల్లా ప్రెసిడెంట్ జానీ మియా, సెక్రటరీ దున్న శ్యామ్, గోపి, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభోత్సవం

**ఆమనగల్లు, ఏప్రిల్ 05, మన సాక్షి:**



ఆమనగల్లు పట్టణంలో శ్రీ సత్య సాయి సేవ సమితి ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎస్హెచ్ఓ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఎస్హెచ్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇలాంటి చలివేంద్రం శుభ్రంగా ఏర్పాటు చేసి సత్య సాయి బాబా వారి సూచనలు పాటిస్తూ ఎంతో ఆనందకరం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలను మన్నన పొందుతున్న సాయి భక్తులు అని వివరించారు. కన్వీనర్ దొంతు శ్రీను మాట్లాడుతూ. గత 32 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చేస్తున్న చలివేంద్రం ద్వారా ప్రజలకు చల్లని నీటి ద్వారా దాహార్తిని తీరుస్తున్నాము. ప్రతిరోజు కుండలని శుభ్రపరచి త్రాగు నిరుని నింపుతున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ దొంతు శ్రీను,వైద్యులు దొంతు పుల్లయ్య,ఉప్పు శ్రీశైలం,ఆలేటి నారాయణ సాగర్, కృష్ణారెడ్డి,గోల్డ్ రాము,ఎన్ఆర్ ప్రభాకర్,పోలిశెట్టి శ్రీనివాస్, ఆమనగంటి సంజీవ్ కుమార్, అప్పం తిరుపతయ్య,దాస శ్రీనివాసులు,విజయ్ కుమార్, ఆమనగంటి నాగభూషణం అయ్యగారు,మొహమ్మద్ సమీహుద్దీన్,శంకర్,అల్లాజి,ఎన్ శ్రీధర్,గోల్డ్ బ్రహ్మం,నాగిళ్ల లింగం, లు ఉన్నారు.

# మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా సభావాత్ బికోజి..!

**తుంగతుర్తి,ఏప్రిల్ 05, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని 24 గ్రామాల నూతన సర్పంచులు అంత ఏకగ్రీవ తీర్మానంతో సర్పంచుల సంఘం మండల అధ్యక్షునిగా సభావాత్ బికోజి ఉపాధ్యక్షులుగా కలకోట్ల మల్లేషను ఎన్నుకోవడం జరిగిందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సభ బిగోజి మండలంలోని ఎన్నుకోవడంతో ఈరోజు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ను మర్యాదపూర్వకంగా కలవడంతో ఆయన నూతనంగా సర్పంచుల సంఘం మండల అధ్యక్షునికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచుల సంఘం అధ్యక్షులు బికోజి మాట్లాడుతూ అన్ని గ్రామాల సర్పంచులు నూతనంగా గెలిచిన తక్షణమేసర్పంచుల ఫోరం నూతన కమిటీని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసుకొని మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా న డి పి స్తా వ ం ని ఆ య ్ ం న వి లు వ ని చ్చా రు . తుంగతుర్తి మండలంలో అధికంగా కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచులు ఎక్కువగా గెలిచారు. వారితోపాటు బిజెపి . బిఆర్ఎస్ సర్పంచులు అంతా కలిపి ఐదుగురు ఉన్నారు అయినప్పటికీ మా మండలంలో నేను 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆశీస్సులతో నేను గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఎన్నో కాంగ్రెస్ పదవులు తీసుకుని సేవ లుఅందించా నని ఆనాటి సేవకు ఈ రోజు నాకు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్క నూతన సర్పంచికి అభినందనలు తెలియపరుస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు స్వాతి భాస్కర్. తప్పెట్ల ఎల్లయ్య. కోరుకొప్పుల నరేష్. వెలుగు సంధ్య బిక్షం. కుంచాల శ్రీనివాస్ రెడ్డివీరితో పాటు పలు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేయాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**సూర్యాపేట,ఏప్రిల్ 05,మన సాక్షి:**



ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, ఐఎంఏ అధ్యక్షుడు ఆనంద్ దాంగ్డే అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కొత్త బస్టాండ్ నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు వాక్తన్ రన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. 70 సంవత్సరాల క్రితం సరైన వైద్యం లేక ప్రజలు ఇబ్బందులు పడే వారిని ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని పోలియోను పూర్తిగా నియంత్రించామని మలేరియా వంటి వ్యాధులు నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తెలిపారు. వెన్నెల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు మంచి ఆహారాన్ని తీసుకోవాలని, జంక్ ఫుడ్, వంటి ఆహారానికి దూరంగా ఉండాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ సూర్యాపేట, ద్వితీయ బహుమతి కేజీబీవీ మోతే, తృతీయ బహుమతి జయ స్కూల్ విద్యార్థిని కోయిల, డ్రాయింగ్ పోటీల్లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ సూర్యాపేట ప్రథమ బహుమతులను గెలుపొందిన విజేతలకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ దివ్యశ్రీ, వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ యాదవ్, బయ్య దయాకర్ యాదవ్, ఆస్పత్రి సిబ్బంది , నాగరాజు, రియాజ్, రేష్మ, హేమలత, సాయి, బాబీ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకురావాలి

**- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**నల్లగొండ,ఏప్రిల్ 05,మన సాక్షి:**



రబీలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నల్గొండ సమీపంలోని ఆర్జల బావి వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టి తాలు,తరుగు, చెత్త వంటివి లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్" ఏ" ధాన్యానికి ప్రకటించిన 2389 రూపాయలు, కామన్ వెరైటీకి 2369 రూపాయల మద్దతు ధరను పొందవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తూర్పురబట్టే యంత్రాలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన వెల్లడించారు. ఈ రబీలో జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 124 రైస్ మిల్లులను అనుసంధానం చేయగా, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ కొలిచేయంత్రాలు ,తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అన్ని సిద్ధంగా ఉంచడం జరిగిందని, అంతేకాక సెంటర్ ఇన్చార్జిలకు ఇదివరకె ధాన్యం కొనుగోలుపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని సీనియార్టీ ప్రకారం సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ నెల 2 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల సందర్భంగా చిట్యాల మండలం, ఉరుమడ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. రబీలో రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనాలని, ఇందుకు పూర్తి సహకారం అందించాలని రైస్ మిల్లర్లతో ఇది వరకే విజ్ఞప్తి చేయడం జరిగిందని, అనవసరంగా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన రైస్ మిల్లర్లతో కోరారు నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, తహసిల్దార్ పరుశురాం తదితరులు ఉన్నారు.

# అక్రమ షెడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

**నాచారం,ఏప్రిల్ 05,మన సాక్షి:**



20 ఏండ్ల క్రితం నిర్మించిన ఇంటికి అనుమతి లేదని సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులకు అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం చేసి,సుమారు 14 లక్షల ప్రాపర్టీ టాక్స్ ఎగ్గొట్టిన వారు కనబడటం లేదా అని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకుడు నల్లా రాధాకృష్ణ మండిపడ్డారు. బాధితుడు టేకి రాజశేఖర్ కుటుంబ సభ్యులు,తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాచారం లో జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన భవనం ముందు పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 గజాల లోపు ఇల్లుకు పర్మిషన్ అవసరం లేదని మున్సిపల్ చట్టాలు చెబుతుంటె, 98 గజాలలో 20 ఏండ్ల క్రితం నిర్మించుకున్న మా సొంత ఇంటిని పర్మిషన్ లేదని నవంబర్ నెలలో సీజ్ చేయడం చాలా బాధాకరం అన్నారు. ఈ ఇంట్లో హోటల్ నిర్మించుకుని జీవనం కొనసాగిస్తున్నాం అని నేడు మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింధని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం మా పక్కనే ఉన్న వారు తమ ఇంటిపై పిర్యాదు చేయడంతో అధికారులు సీజ్ చేశారని, కానీ తమ పై పిర్యాదు చేసిన వారే పర్మిషన్ లేకుండా షెడ్డు నిర్మించి, 14 లక్షల ప్రాపర్టీ టాక్స్ ఎగ్గొట్టిన వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. నాచారం 62 సర్వే నంబర్ లో దామోదర్ రెడ్డి,కొండల్ రెడ్డిలకు లే అవుట్ ప్రకారం 416 గజాలు మాత్రమే కానీ నేడు 223 గజాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి షెడ్డు నిర్మిస్తున్నారని నిర్మాణం చేపట్టారని తెలిపారు. అక్రమ దారులపై జిహెచ్ఎంసి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టేకి జ్యోతి, డి. అనురాధ, డి.శ్రీను, కనుకుంట్ల విజయ్ కుమార్, గద్ద యుగంధర్, ఎండీ రజాక్, బూడిద గణేష్ గౌడ్, బంటు దేవ్ కుమార్, దామెర సతీష్, గుజ్జ రాజు, మల్కారీ అశోక్ బాబు, మునిగేటి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మేడ్చల్, ఏప్రిల్ 05,మన సాక్షి :**



మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధి శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్‌లో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగు కుటుంబంలో జన్మించి అత్యున్నత స్థానానికి ఎదిగిన మహానేత జగ్జీవన్ రాం అని కొనియాడారు. అనంతరం జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బంగరిగళ్ళ శంకర్, జాతీయ కళా మండలి అధ్యక్షులు యన్.వై. అశోక్, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ పెండం లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహారెడ్డి, నానిగళ్ళ హరిగోపాల్, బక్కోల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల నర్సింగ్ రావు గౌడ్, మాజీ వార్డు సభ్యులు దుర్గం ప్రకాశ్ గౌడ్, నాయకులు గడ్డమీది జనార్ధన్, రంగప్పగారి నాగరాజు గౌడ్, మిర్యాలకర్ సాయి కుమార్, సుతారిగుడెం దుర్గయ్య, ఈరగళ్ళ మహేందర్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**వేములపల్లి, ఏప్రిల్ 05, మన సాక్షి:**



మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్, ఇటిక్యాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మండల ప్రశిక్షణ తరగతులకు ముఖ్య అతిథులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి తోటపల్లి రవికుమార్, బిజెపి కిషన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మసుదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధగోని శ్రీనివాస్ గౌడ్,నూకల నరసింహా రెడ్డి, సాధినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మీడియా ప్యానల్ సభ్యులు పల్నాటి వెంకటరెడ్డి,రాష్ట్ర నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి హాజరై వివిధ అంశాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని అత్యోదయ ఏకాత్మత వాదం , పార్టీ అభివృద్ధి, పార్టీ విస్తరణకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని వచ్చే ఎన్నికల్లో తప్పక పార్టీ అధికారంలోకి వస్తుందని కష్టపడ్డ వారికి పార్టీలో తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మ కంటి నరసింహ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల జాన్ రెడ్డి, లక్ష్మణ్, బిజెపి నాయకులు కడియం సైదులు, బోల్లెదు లవయ్య, పెదమం ప్రసాద్ ఇరుగుదింద్ల నరేష్, పెదమాం వెంకటేశ్వర్లు, తమ్మి నారాయణ, పగిడిపల్లి సోమయ్య,చింతకాయల సైదులు మాన పూరి పురుషోత్తం కేతనపల్లి భూపాల్ రెడ్డి, సోమ బోయిన నరేష్,దశరథ,నాగరాజు, సత్యనారాయణ రెడ్డి, దుండిగాల రేణుక బంటు సరిత వనం విజయ, ఈట మహేష్,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత మెగా హెల్త్ క్యాంపు.. అనూహ్య స్పందన

**పెన్‌పహాడ్,ఏప్రిల్ 05,మన సాక్షి:**



మండలంలోని నారాయణగూడెం, నాగులపహాడ్ గ్రామాలలో యశోద ఆసుపత్రి సోమాజిగూడ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 482 మంది ప్రజలు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొని వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంపును నారాయణ గూడెం సర్పంచ్ నాతాల నాగరాణి -- జానకిరామ్ రెడ్డి,నాగులపహాడ్ సర్పంచ్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ నాతాల జానకిరామ్ రెడ్డి, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొండ జానకి రాములు గౌడ్, ఉపసర్పంచ్ రాయి రమేష్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సంకరమద్ది పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రాయలి లక్ష్మీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మీసాల సోములు, శంకరమద్ది జగ్గారెడ్డి, ఏదుల రాంరెడ్డి సంకరమతి దామోదర్ రెడ్డి వోగుల జానయ్య గౌడ్, ఏదుళ్ల శివకృష్ణా రెడ్డి, వార్డు సభ్యులు కొండ గోవర్ధన్, మామిడి జానమ్మ, కందుకూరి నరేష్, మీసాల జ్యోతి, కందుకూరి బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను మరింతగా నిర్వహించాలని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. క్యాంపు ను తన గ్రామం లో నిర్వహించఢానికి చొరవ తీసుకొని ముందుండి నడిపించిన విధుల్లో శివకృష్ణారెడ్డికి గ్రామస్తులు ఇరు గ్రామల సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# బుద్ధవనం ప్రశాంత నిలయం

**- యాదాద్రి ఎస్పి అక్షన్ష్ యాదవ్**

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 05,మన సాక్షి :**



నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధవనం ప్రశాంత నిలయమని యాదాద్రి భువనగిరి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అక్షన్ష్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి ఆయన బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనములోని మహాస్తూపం ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులు వెలిగించిన అనంతరం కొద్దిసేపు ధ్యానం చేశారు. వీరికి బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు, బుద్ధ వనములోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి ఎస్పీ అక్షన్ష్ యాదవ్ మాట్లాడుతూ బుద్ధవనం మహా అద్భుతంగా ఉందన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**తుంగతుర్తి,ఏప్రిల్ 05, మన సాక్షి:**

తుంగతుర్తి మండలంలోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద బి.ఆర్.ఎస్.మండల నాయకులు కార్యకర్తలు విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక సార్లు పార్లమెంటుకు ఎన్నికైన ఏకైక వ్యక్తి బాబు జగ్జీవన్ రావుని ఆయన చిన్నతనం నుండే కుల వివక్షత పై ఎన్నో పోరాటాలు చేశారని దళితుల హక్కుల కోసం ఎనలేని కృషి చేసిన మహానీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండె గాని రాములు గౌడ్ తడకమళ్ళ రవికుమార్ , గోపగాని రమేష్, బొజ్జ సాయికిరణ్, బొంకురి మల్లేష్, నల్లబిల్లి వెంకటేష్,బొంకూరి మధు, తడకమళ్ళ నరేష్,తడకమళ్ళ అనిల్, తడకమళ్ళ మధు, బొంకూరి సాయి, కడియం గోపి, గడ్డం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ పండుగ

**పెన్ పహాడ్,ఏప్రిల్ 05,మన సాక్షి:**



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఎల్ జె ఆర్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఈస్టర్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మచ్చ మధు దైవ సందేశాన్ని అందించారు. సమస్త మానవాళి కోసం ఏసుక్రీస్తు చనిపోయి తిరిగి లేచిన దినమే ఈస్టర్ పండుగ అన్నారు. మనుషుల యొక్క పాపాల నిమిత్తమై ఏసుక్రీస్తు శిలువలో మరణించి తిరిగి లేచిన దేవుడని పేర్కొన్నారు. ఈ ఈస్టర్ పండుగలో గ్రామ సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ సైదులు పాల్గొని చర్చి సభ్యులకు గ్రామస్తులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి నిర్వాహకులు ఏర్పాటుచేసిన ప్రేమ విందులో సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మేకల యోహాన్, ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ పీటర్, సెక్రటరీ నన్నెపంగ నవీన్,స్త్రీల అధ్యక్షురాలు గుగ్గిళ్ళ మణెమ్మ, మేకల రూతు,నన్నెపంగ విజయ, సంఘ పెద్దలు మేకల ఇస్సాకు, సమూయేలు,గుగ్గిళ్ళ మత్తయి, మేకల మధు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వేపలమాదారంలో ఉచిత వైద్య శిబిరం

**మేళ్లచెరువు, ఏప్రిల్ 05,మన సాక్షి:**



మేళ్లచెరువు మండలం వేపల మాధారం గ్రామంలో మహాసిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హైద్రాబాద్ యశోద హాస్పిటల్ ప్రత్యేక వైద్యులు పాల్గొని గుండె,మూత్రపిండాలు,స్త్రీ ల ,పిల్లల,ఎముకలు,కీళ్ల,నరాల,జీర్ణకోశ వ్యాధి బాధితులకు పరీక్షలు జరిపి,ఉచిత మందులను అందజేశారు. 460 మంది ఈ శిబిరాన్ని వినియోగించుకున్నట్లు మహాసిమెంటు పరిశ్రమ ప్రతినిధులు వెల్లడించారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా పరిసర గ్రామాలలో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు యూనిట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు తెలిపారు. తొలుత క్యాంపును సర్పంచ్ కుక్కల కనకయ్య,వైస్ సర్పంచ్ కృష్ణారెడ్డి,పరిశ్రమ మైన్స్ జిఎం శ్రీనివాసరావు లతో కలిసి యూనిట్ హెడ్ శ్రీనివాసరావు క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు సాయి కిరణ్, పరిశ్రమ ప్రతినిధులు శ్రీనివాస సుబ్రహ్మణ్యం, అప్పల నాయుడు,శ్రీను,గ్రామ మాజీ సర్పంచ్ సునీత బాలరాజు, మోహన్ రెడ్డి,శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 05, మన సాక్షి:**



బీసీ విద్యార్థుల ఉన్నత చదువుకు భరోసా కల్పించడానికి గత ప్రభుత్వాలతో కొట్లాడి 2008 లో ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని సాధించుకున్నామని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు సంపాదించుకున్న ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగారుస్తున్నాయని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నలగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల విషయంలో గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే తెలంగాణ రాష్ట్రంలోనే తీవ్రని అన్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే సీటు నుండి మొదలుకొని సీఎం సీటు వరకు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఏలుతున్నారని, బీసీలకు కనీసం చదువుకోడానికి కూడా అవకాశం కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలపై నిర్లక్ష్యం వహిస్తున్న అగ్రకుల కాంగ్రెస్ ప్రభుత్వం పై పదవి త్యాగం చేసి తిరగబడాలని బిసి మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షులు బత్తిని వెంకన్న బీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం**

**కేతేపల్లి, ఏప్రిల్ 05,మన సాక్షి:**

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని, రైతులకు అండగా తమ ప్రభుత్వం ఎల్లవేళలా నిలుస్తుందని ప్రభుత్వ విప్, నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. రైతులు తీసుకువచ్చే ప్రతి గింజను వేగంగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నకరికల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల, ఎంపీడీవో నాగలక్ష్మి, కేతేపల్లి సర్పంచ్ బిరం జాన్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ అధ్యక్షులుగా ఎన్నికైన మతీన్..!

**నకిరేకల్,ఏప్రిల్ 05,మన సాక్షి:**



నకిరేకల్ పట్టణ మైనారిటీ సంఘం అధ్యక్షులు గా ఏం ఏ మతిన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మతిన్ మాట్లాడుతూ పట్టణ అధ్యక్షులు గా ఎన్నుకున్న మైనారిటీ సోదరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి అంటే కేవలం హోదా కాదని మన సమాజం కోసం పని చేసే ఒక అవకాశం అని అన్నారు. మైనారిటీల సమస్యలు, అవసరాలు, హక్కులు సాధించడానికి నేను ఎల్లప్పుడూ ముందుండి పోరాడతానని చెప్పారు. మనలో ఐక్యత ఉంటే మన సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

# ఆదర్శప్రాయుడు జగ్జీవన్ రామ్

**కంగ్టి, ఏప్రిల్ 05,మన సాక్షి :**



దార్శనికుడు,స్వాతంత్ర సమర యోధుడు బాబు జగ్జీవన్రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కంగ్టి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఆయన చిత్రపటాలకు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా షెడ్యూలు కులాలు, బడుగు వర్గాల అభివృద్ధికి కృషి వేశాడని కొనియాడారు. నేటి యువతరానికి ఆదర్శప్రాయుడని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు

**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 05, మన సాక్షి:**



అంగరంగ వైభవంగా మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు. కానాజీ గూడ లోని మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఆధ్యాత్మిక శోభతో భక్తి పూర్వకంగా ఆదివారం ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి సుప్రభాత సేవ, విశేష అభిషేకం, గోపూజ, కలశ స్థాపన, యాగశాల ప్రవేశం, దీక్ష ధారణ అంకురార్పణ, తదనంతరం లక్ష్మీ గణపతి, కుబేర, నరసింహ, సుదర్శన హోమాలు, బ్రహ్మోత్సవ హోమాలలో పాల్గొన్న భక్తులచే కుంకుమార్చనలు, నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ మేరకు వారు మాట్లాడుతూ మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి స్వామివారి కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## బిజెపి పండిట్ దీనదయాళ్ ప్రశిక్షణ మహాబియన్..!

**రామసముద్రం,ఏప్రిల్ 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో ఆదివారం పండి ట్ దీనదయాళ్ మహా బియన్ మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో అమరావతిప్రయివేట్ కాలేజి భవనంలో కార్యక్రమం మండలబిజెపి అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఆదివారం ఉదయం బిజెపి నాయకులు, కార్యకర్తలు జ్యోతి ప్రజ్వలన వెలిగించి ప్రారంభించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండలస్థాయి మండలంలోని గ్రామాల బూతులు నుండి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తులు మాట్లాడుతూ సైదాంతిక భూమికతను క్లుప్తంగా వివరించారు.కార్యాచరణ, బూత్ మేనేజ్ మెంట్ పలు విషయాలు చర్చించడం జరిగింది. కాలంసాన్ని మరియు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నా పథకాలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ క సమావేశంలో పాల్గొన్నా ఒబీసీ మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రటరీ బండిఆనంద్, పులినరేంద్ర అధ్యక్షులు జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శివ జ్యోతి, బండి ఆనంద పులి నరేంద్ర, మధుసూదన్ నరసింహులు, నానబాలకుమార్, బిజెపి కృష్ణమూర్తి,చంద్రారెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, చలపతి నవీన్,సుబ్రహ్మణ్యం, సుకుమార్, రెడ్డెప్ప, శేఖర్, వీరకుమార్, జనార్ధన బిజెపి కార్యకర్తలు హాజరయ్యారు.

## మరకత శివుడి సేవలో అల్లాదుర్గ సిఐ..!

**శంకర్పల్లి,ఏప్రిల్ 05,మన సాక్షి:**



శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం అల్లాదుర్గ సిఐ రేణుక రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ మరకత లింగాన్ని దర్శించుకోవడం ఎంతో అనుభూతిని ఇచ్చిందని తెలిపారు. 2015 -16 సంవత్సరంలో శంకర్పల్లి ఎస్సైగా పనిచేశానని గుర్తు చేశారు. ఇన్నాళ్లు బిజీగా ఉండి రాలేకపోయానని, ఇవాళ శివుడి చెంతకు చేరి ఆయన సన్నిధిలో పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. అనంతరం ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు, చైర్మన్ గోపాల్ రెడ్డి, లీలావతి, కృష్ణవేణి లు కలిసి సిఐను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్ర పటాన్ని బహుకరించారు.

## లాలపేటలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**సికింద్రాబాద్,ఏప్రిల్ 05,మన సాక్షి:**




ఏసుక్రీస్తు మరణించిన మూడవ రోజు సమాధి నుండి బయటికి వచ్చి సందేశం ఇచ్చిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఈస్టర్ పండుగ జరుపుకుంటారని లాలాపేట గాస్పల్ చర్చ్ రెవా జి.సుదర్శన్ పేర్కొన్నారు. ఆదివారం ఈస్టర్ పండుగ పురస్కరించుకొని లాలపేట గాస్పల్ చర్చిలో ఉదయం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా రెవా జి. సుదర్శన్ మాట్లాడుతూ ఈస్టర్ పండుగ మానవాళికి ఆశ,కొత్త జీవితం,ప్రేమ ఇంకా క్షమాగుణాన్ని బోధిస్తుందని తెలిపారు. ఏసుక్రీస్తు శిలువ మరణం తర్వాత మూడవరోజు సజీవంగా లేచిన పునరుత్తానాన్ని స్మరించుకుంటూ క్రైస్తవులు ఈ ఈస్టర్ పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఏసుప్రభు చూపిన మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరు ప్రపంచ శాంతిని కోరుకోవాలని,అలాగే సమాజసేవలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం చర్చిలో ప్రార్ధనలకు విచ్చేసిన సంఘ సభ్యులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రెవ జి.సువర్ణ చర్చి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పై ఐదేళ్ల తర్వాత మురిసిన స్నేహం

**- పిట్టలగూడెం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**గుర్రంపోడు,ఏప్రిల్ 05,మన సాక్షి :**



పాత జ్ఞాపకాలు పలకరించాయి.. చిన్ననాటి స్నేహాలు చిగురించాయి..సుమారు 35 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒకే వేదికపై కలిసిన ఆ స్నేహితుల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పిట్టలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం హైదరాబాద్లోని జీకేఆర్ ఫామ్ హౌస్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ వేడుకలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు మరువలేదు. అలనాటి ఉపాధ్యాయులు చింత రెడ్డి ముత్యంరెడ్డి, ఏలూరి అశోక్ కుమార్ రావు, ముషం యాదగిరి, మరియు అలుగుబెల్లి సత్యంరెడ్డిలను సాదరంగా ఆహ్వానించి, శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. తమ విద్యార్థులు ప్రయోజకులుగా మారి తమను గౌరవించడం పట్ల గురువులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని ఆశీర్వదించారు.దాదాపు మూడున్నర దశాబ్దాల తర్వాత కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ కుటుంబ విషయాలను, వృత్తిపరమైన విశేషాలను పంచుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వయసును మరిచి ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య రోజంతా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సువర్ణ, జ్యోతి, రెహానా బేగం, సుజాత, విజయ, లక్ష్మణ రావు, నాగ మోహన్, యాదగిరి, వెంకటనారాయణ, వెలుగు శ్రీను, మండలి లింగయ్య, సంజీవరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కట్ట లింగయ్య, జహంగీర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, రాఘవా చారి, నరసింహ, శంకర్, రాజేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మల్లు స్వరాజ్యం జీవితం మహిళా లోకానికి ఆదర్శం

**అర్వపల్లి,ఏప్రిల్ 05,మన సాక్షి:**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, రజాకారుల, భూస్వాముల, అరాచకాలను ఎదిరించిన కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ధైర్య సాహసాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి మహిళలు ఉండాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు పాతూరి కరుణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న మల్లు స్వరాజ్యం స్మారక భవనాన్ని సందర్శించి మాట్లాడారు. నల్గొండ జిల్లాలో కమ్యూనిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న సూర్యాపేట తుంగతుర్తి, పాలకుర్తి జనగాం, రామన్నపేట, నియోజకవర్గలకు మధ్యలో ఉన్న అర్వపల్లి, కమ్యూనిస్టు పార్టీలకు అడ్డగా ఉండేదని అన్నారు. ఇక్కడ భీమిరెడ్డి నరసింహారెడ్డి, భీమిరెడ్డి కుశలపరెడ్డి, మల్లు స్వరాజ్యం, దళాలతో రజాకార్లను వ్యతిరేకించే వారిని అన్నారు. ఇప్పటికీ వారు సహచరులు ఇక్కడే ఉన్నట్టు తెలిపారు. కామ్రేడ్ మల్లు స్వరాజ్యం స్మారక భవనాన్ని, రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండే విధంగా నిర్మిస్తామని సూర్యాపేట జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

మల్లు లక్ష్మి, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వజ్జే వీరయ్య యాదవ్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరి రావు ,

నెమ్మది వెంకటేశ్వర్లు ,మట్టిపల్లి సైదులు, అర్వపల్లి మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డి శిగ వెంకన్న, కొమ్ము విజయ్ సంపత్ వెంకన్న, నాగారం మండల కార్యదర్శి, దేవరకొండ యాదగిరి, కొప్పోజు సరోజ, భద్రయ్య నరసయ్య రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**తుంగతుర్తి,ఏప్రిల్ 05, మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో గ్రామ పెద్దలు పలు యువజన సంఘాల నాయకుల తో స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను యువజన సంఘాలను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక సార్లు పార్లమెంటుకు ఎన్నికైన ఏకైక వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్ ఆయన అడుగుజాడలో మనమంతా నడవాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న పలువురు వార్డు సభ్యులు పలు యువజన సంఘాల నాయకులు సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలి



**అర్వపల్లి,ఏప్రిల్ 05,మన సాక్షి:**

మండల కేంద్రమైన అర్వపల్లి లో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ యువకులు స్థానిక సర్పంచ్ తో పాటు అధికారులకు వినతి పత్రం అందజేశారు.యువకులు చెడు మార్గాలకు వెళ్లకుండా ఉండాలంటే ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని అధికారులు కోరారు. అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ మాట్లాడుతూ త్వరలోనే క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి సైదులు ముదిరాజ్, ఈద కోటి ప్రసాద్, కొ మారి ప్రదీప్, జనార్ధన్, బండారి విజయ్ ముదిరాజ్, కనుకు సాయి గణేష్ ముదిరాజ్, కుంభం సతీష్, పులిచెర్ల ప్రభు యాదవ్, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**అర్వపల్లి,ఏప్రిల్ 05,మన సాక్షి:**



ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ ప్రతి పేదవారికి అండగా నిలుస్తుందని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరే విధంగా కృషిచేస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లాయువజన కాంగ్రెస్ నాయకులు నిద్ర సంపత్ నాయుడు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని కోడూరులో కాసం మల్లయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 60 వేల రూపాయల చెక్కును అందజేసి మాట్లాడారు. భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మండల సామ్యూల్, రాష్ట్ర నాయకులు సామా అభిషేక్ రెడ్డి, ల సహకారంతో గ్రామాలలోని పేద ప్రజలను, ఆదుకుంటున్నట్లు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 05, మన సాక్షి :**




సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల సేవలు మరువలేనివన్నారు.నవ సమాజ స్థాపన కోసం కృషి చేసిన కృషివలుడు అని కొనియాడారు. సమాజంలో అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ,వార్డు సభ్యులు గణం శివశంకర్,బాలగోని మల్లేష్, రొమ్ముల సత్యం,గ్రామ పెద్దలు రాచకొండ కృష్ణయ్య, వల్లూరి గాలయ్య,కొమ్ము మల్లేష్, గూడూరు రాజశేఖర్,సిరిపంగి శివాజీ,గ్రామపంచాయతీ సిబ్బంది నందిపాటి అండాలు,రొమ్ముల క్రాంతి, అంతటి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

**అర్వపల్లి,ఏప్రిల్ 05,మన సాక్షి:**



దళితులకు బహుజనులకు అనగారిన వర్గాలకు ఆశాజ్యోతి గ వారి అభివృద్ధికి బాటలు వేసిన మహోన్నతమైన వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్ అని మండల తాసిల్దార్ భాషాపాక శ్రీకాంత్ అన్నారు.ఆదివారం బాబు జగ్జీవన్ రావు 119 వ జయంతి సందర్భంగా, మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రావు చేసిన సేవలను, కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, దాసరి రమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.